19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 18 జులై 2025 పేజీలు : 8

## ప్రేమవ్యవహారం యువకుడి దారుణ హత్య



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమవ్యవహారంలో బాలిక బంధువులు కిషన్ రావుపేట కు చెందిన సల్లూరి మల్లేష్ (30 )ని గురు వారం మధ్యాహ్నం వెల్గటూర్ మండలకేంద్రం కోటిలింగాల రోడ్డు లోనిపాత వైన్స్ వెనకాల కు తీసుకెళ్లి దారుణంగా కొట్టి కత్తితో దాడిచేసి హత్య చేశారు. గత కొంత కాలంగా మృతుడు మల్లేష్ అదే గ్రామానికి చెందిన బాలికతో ప్రేమవ్యవహారం కొన సాగిస్తున్న విషయంతెలిసిన బాలిక కుటుంబీకులు పలు మార్లు హెచ్చరించడమే కాకుం డా ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు తీసుకెళ్లినట్లుతెలిసింది. అయినా మల్లేష్ లో మార్పురాక పోగా గురువారం బాలిక ఇంటికి వెళ్లి గొడవ చేసినట్లు తెలిసింది. దీనితో ఆగ్రహించిన బాలిక కుటుంబీకులు వెల్గటూర్ వద్ద రాష్ట్ర రహదారిపై మల్లేష్ ను అడ్డగించి పట్టుకొని కోటిలింగాల వెళ్లే రహదారిలో పాత వైన్స్ వెనకాలకు తీసుకెళ్లి దారుణం గా కొట్టి కత్తితో పొడిచి హత్యచే సినట్లు తెలుస్తుంది. ప్రేమవ్యవ హారం కారణంగానే ఈ హత్యకు పాల్పడినట్లువ్యక్తం కాగా,ఈ దారుణహత్యకు పాల్పడిన వారి వివరాలు తెలియలేదు. విషయం తెలుసుకొన్నవెల్గటూర్ పోలీసులు, ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి దర్యాప్తు చేపట్టారు.

## నిలకడగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి



**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 17:** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. గురువారం కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వారిని జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రానికి తరలించగా, వారిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై వైద్యులతో మాట్లాడిన అనంతరం కలెక్టర్ విద్యార్థిమల తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థినులకు ఎలాంటి అపాయం లేదని, పూర్తిగా కోలుకున్న తర్వాత వారిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తారని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య అధికారి డా.ప్రమోద్ కుమార్, సూపరిండెంట్ డా.కృష్ణమూర్తి, ఆర్ఎంవో డా.సుమన్ రావు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం





**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**-ధర్మపురిలో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా అభినందన సభ..**

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 17 :** సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని, కామారెడ్డి సభ లో ప్రకటించిన ప్రకారం బిసి రిజర్వేషన్లు ఆమోదించడం జరిగిందని రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ,దివ్యంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎస్.హెచ్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతగా అభినందన సభ ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూపుతోందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితులను ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి చేసిన పనులు ఏమిటో చెప్పాలని ఆయన నేతలను ప్రశ్నించారు. బీసీలపై ప్రేమ ఉంటే బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఇప్పటి పరిస్థితిని గమనిస్తున్న ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చిందని, పార్టీలో వ్యక్తిగత కోపాలు, ఫిరాయింపులకు చోటు లేకూడదని స్పష్టం చేశారు.ఇతర పార్టీలు మనలో ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నిస్తున్నాయని, కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా ముందుకు సాగాలన్నారు.

## అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి





**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 17:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు, రెండు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. స్థలాల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 1148 అంగన్వాడీ భవనాలు, 1144 గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన పరిపాలన, మౌలిక వసతులు కల్పించాలనే బలమైన సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు మరో రెండు అంగన్వాడీ కేంద్రాలు నిర్మించాలనే ఆశయంతో తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభి ,వృద్ధిశాఖ పనులను వేగవంతం చేసిందన్నారు. పల్లె ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. అర్హులైన నిరుపేద

-2లో

## పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 17:** పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డు నాలా సమస్యల గురించి పరిశీలించారు వాటర్ సరిగా వెళ్తుందా లేదా, అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలని నీటిపారుదల శాఖకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు. ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాలలు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలి సూచించారు.చింతకుంట చెరువు వాటర్ బయటకు వెళ్లడానికి కొరకు నాలాలు, రాజీవ్ చౌరస్తా కూడలిలో పరిశీలించారు డ్రైనేజీలలో చెట్లు ముళ్ళ పొదలు, వేస్టేజ్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ గా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. జగిత్యాల మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రైయిన్‌లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వభూములు (18వ వార్డు) పెద్ద నాలా, ఎస్ఆర్ఎస్పీ కాలువ వద్ద (1వ వార్డు), శంకులపల్లి (14వ వార్డు), సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల చెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి, ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలనలన్నారు.

## గురుకులాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 17 :** గురుకులాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలోని మహాత్మాజ్యోతి రావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వారు మాతాశిశు కేంద్రంలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం బాధాకరమని, ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందం, గంగాధర్, రాజన్న, శంకర్, ప్రశాంత్ రావు, హరీష్, ప్రణయ్, షఫీ, సాయి, చందు, వర్షిత్, బషీర్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 17 :** జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షుడు మారుతి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు గురువారం ఇందిరాభవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని టి.జీవన్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్, సంఘ నాయకులు భూషణం, లక్ష్మీనారాయణ, రాజేందర్, వేణు, సత్యనారాయణ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 17 :** కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో గురువారం సిసిఎస్ పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో గురువారం సిసిఎస్ పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుండి రూ.3670 నగదు, 7 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా, కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సిసిఎస్ ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు వినోద్, రమేష్, కమలాకర్, సాజిద్ తదితరులున్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 17 :** వ్యక్తికి గుండె పోటు రావడంతో మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ (38) ఓ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో గురువారం ఉదయం బ్యాక్ పేన్ వస్తుందని, కుటుంబ సభ్యులకు తెలపడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.శ్రీనివాస్ అప్పటికే మృతిచెందినట్లు డాక్లర్లు చెప్పడంతో మృతుడి కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతినికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (అంతర్గాం ), జూలై-17:** పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు.అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పొట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ



గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ఎక్కడా గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని , పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శ పాఠశాలలో

# ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**చురకల్ ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17.** పెద్దపల్లి జిల్లా మండలంలోని బ్రాహ్మణపల్లి లో గల శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయం కు వెళ్లి మొక్కలు చెల్లిచుకున్నారు పిల్లలు పోతారాజు ల వేశాధారణ చేసుకొని నృత్యాలు చేస్తూ విద్యార్థులు డాన్స్ లు చేస్తూ గ్రామ ప్రజల ను ఆకట్టుకోవడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ ఆదర్శ పాఠశాల కరెస్పాండంట్ చిప్ప భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగ ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగింది.అలాగే ఈ పండుగను ఆషాఢ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుంది వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పోతరాజు విన్యాసాలు గ్రామ ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిప్ప సుజాత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి..**

కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇంటి జాగా లేని వారి కూడా నివేశన స్థలాలిచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని, జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి రాగానే ఈ ప్రక్రియను వేగవంతం చేస్తామ న్నారు.మహిళలు జీవన జ్యోతులు కావాలి మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో ఆర్థిక స్వావలంభన సాధించడమే కాకుండా జగతికి జీవన జ్యోతులు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షిం చారు. గురువారం తిమ్మాపూర్ మండల ం కొత్తపల్లి లోని సాయిరాం గార్డెన్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సంబురాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు తమ పిల్లలను తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించడమే కాకుండా అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ ఆర్థికంగా శక్తివంతులు కావాలన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారులను చేసేందుకు కృషి చేయగా, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నార న్నారు. అతివలు అంచలంచెలుగా ఎదుగేందుకు వీలుగా ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు చేపట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా ఓట్ల కోసం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. అందులో భాగంనే వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, అంతే కాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ మహిళకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళా సంఘాలకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు అప్పగిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అభివృద్ధి అధికారి శ్రీధర్, ప్రాజెక్ట్ మేనేజర్లు సుధారాణి, తిరుపతి, వెంకట్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, మహ్మద్ అబ్దుల్ సమద్, రాచపల్లి సరిత-ప్రసాద్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, చంద్రమౌళి, అశోక్, గూడ స్వామి, అల్లాడి రఘు, అయితం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ కమిషనర్

**-ఒక మార్పు అభివృద్ధికి మలుపు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్**




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 17 :** పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు(నమస్తే డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు మరియు వేస్ట్ పిక్చర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగింది.అలాగే పారిశుద్ధ్య కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు (పర్సనల్ ప్రో ఆక్టివిటీ ఎక్విప్మెంట్) గురించి అవగాహన కల్పించడంతోపాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్వారి విధులు నిర్వహి స్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలపడం జరిగింది మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ మరియు వేస్ట్ పిక్చర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు.ఈ కార్య క్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దత్పాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్ నరేష్ అశోక్,పారిశుద్ధ్య కార్మికులు మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**-పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు**



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి ,జూలై 17 :** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టి యుటి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద రావు అన్నారు గురువారం పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా మెట్ పెల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గవర్నమెంట్ హైస్కూల్ బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హైస్కూల్ వేంపేట్ ఆరాపేట్ పాఠశాలలో సభ్యత నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేరేలా మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రాతినిధ్యం చేశారు త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగా ప్రసాద్ బాలకిషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దిరాల గణేష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు నడిగడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**-పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (17) :** బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి పిఆర్ టి యు ఎసఱ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరనాథ్ రెడ్డి 2025 సంవత్సరానికి పిఆర్ టియుస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాలా అమర్నాథ్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా బాధ్యులు ఈగ శ్రీధర్ కుమార్, రాజేష్ మండల అధ్యక్షులు జి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్,రాజ్ కుమార్, విశాల్ పాల్గొనడం జరిగింది.

# మహిళా డిగ్రీ కళాశాలలో గోరింటాకు సంబరాలు



చురకలు విలేకరి, జగిత్యాల, జులై 17 : జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గురువారం ఆషాడమాస గోరింటాకు సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న గోరింటాకు మొక్కల నుండి గోరింటాకు సేకరించి విద్యార్థినిలు దాన్ని మెత్తగా రుబ్బి చేతులకు అలంకరించుకున్నారు.ఈ సంబరాలు ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చంద్రయ్య మాట్లాడుతూ అనాదిగా అన్ని మతాలవారు గోరింటాకును ఏదో ఒక సందర్భంలో ఆచారంగా వాడుతున్నట్లు తెలిపారు. గోరింటాకు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు.హెల్త్ క్లబ్ కో - ఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ గోరింటాకు వర్షాకాలంలో సంభవించే అనేక బ్యాక్టీరియా ఫంగల్ వల్ల కలిగే చర్మవ్యాధుల నుండి ఉపశమనాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. చుండ్రు నివారణకు, జుట్టు పెరుగుదలకు,బాల నెరుపు నివారించడానికి ఉపయోగ పడుతుంద న్నారు.గోరింటాకు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని వెల్లడించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం గోరింటాకును చేతులకు అలంకరించుకొని మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్ సంగీతారాణి, డి సుజాత ,వాసవి, వరప్రసాద్, జమున, జోత్స్న, సునీత,వీణ, రశ్మిత, ఇర్ఫానా, యాస్మిన్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండలంలో పిఆర్టీయు సభ్యత్వ నమోదు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జులై 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పిఆర్టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతపండు నర్సింగం,శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం తో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించా లని, పిఆర్సి వర్తింపజేయాలని, కేజీబీవీ టీచర్స్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బాధ్యులు యం. శ్రీనివాస రెడ్డి జిల్లాఉపాధ్యక్షుడు మామిడి సంతోష్, ఎండపల్లి మండల ప్రధాన కార్యదర్శి జోగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**-కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా**



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి ,జూలై 17 :** కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా అన్నారు. టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా అందజేయడం జరుగుతుందని అని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు కోరే రాజకుమార్ ముద్దం ప్రశాంత్ మజ్జు సమీర్ సర్కార్ షోయబ్ తోపిక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఓని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి , జూలై 17 :** మెట్ పల్లి నూతన ఎం ఆర్ ఓ గా బాధ్యతలు చేపట్టిన నీత ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, ఉమ్మడి జిల్లా మత్స్య కార్మిక డైరెక్టర్ కల్లెడ గంగాధర్,యండి జాఫర్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యం




**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 17:** న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడం లక్ష్యమని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్ట్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోర్టు హాల్ లో జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ తో కేక్ కట్ చేయించి, న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ గౌరవ న్యాయమూర్తిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీపీ ప్రణయ్‌ను ఘనంగా సన్మానించారు. న్యాయ వ్యవస్థ సమాజానికి అండగా నిలుస్తున్న నేపథ్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల సేవలు మననం చేసుకుంటూ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం ప్రాముఖ్యతగల విషయమని నిర్వాహకులు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా న్యాయ పరిరక్షణకు దోహదపడే వ్యక్తులను గౌరవించడం, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా అంకితభావంతో పని చేయడం అభినందనీయం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. లయన్ సభ్యులు కోరుట్ల కోర్టు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, గుంటుక సురేష్ బాబు, పోతని ప్రవీణ్, మంచాల జగన్, గుంటుక మహేష్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్ , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పొలాల వద్ద రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి




**చురకలు విలేకరి, ధర్మపురి,జులై 17 :** ధర్మపురి మండలం దొంతపూర్ గ్రామంలో టీజీ ఎన్పిడిసిఎల్ సిఎండి ఆదేశాల మేరకు పొలం బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్బంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల పై అవగాహన కల్పించారు. రైతులు విద్యుత్ ప్రమాదల పై జాగ్రత్త వహించాలని ఏదైనా సమస్యలు వస్తే సంబంధిత సిబ్బందికి తెలియజేసి పరిష్కరించుకోవాలని విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని తద్వారా లోవోల్టేజ్ సమస్య ఉండదని తెలిపారు.ధర్మపురి ఏడిఈ సింధూర శర్మ, ధర్మపురి ఏఈ రవినాయక్,సబ్ ఇంజనీర్ రాజ్ గోపాల్,విద్యుత్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల సంబరాలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 17 :** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు పోతరాజు వేషాలతో విద్యార్థినిలు దుర్గామాత నవరూపాల ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మీ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ మన హైందవ సనాతన ధర్మ సిద్ధాంతాలను మనం ముందుకు తీసుకెళ్లాల్సిందిగా మరియు విద్యార్థుల్లో అవగాహన కల్పించవలసిన అవసరం నేడు సమాజంలో ఎంతగానో ఉందని,మన సంస్కృతి సాంప్రదాయాలు సైన్స్‌తో మేలవితమైన వన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై సీసీఎస్ పోలీసుల దాడి

**-పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు, ఇద్దరు యువకులు, పరారీలో నిర్వాహకురాలు**

**చురకలు విలేకరి జగిత్యాల, జులై 17 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై రాజు తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలు ఇద్దరు మహిళలు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం జగిత్యాల పట్టణ పోలీసులకు అప్పగించారు.ఈ దాడిలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ వినోద్,రమేశ్, కమలాకర్, సాజిద్ పాల్గొన్నారు.

## భూముల సర్వే నిష్పక్షపాతంగా చేయాలి

**-అంతర్గాం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 17 :** ప్రతి సర్వేయర్ భూముల సర్వే నిష్పక్షపాతంగా చేయాలి అని అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు.గురువారంపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని భూముల సర్వే శిక్షణ కోసం వచ్చిన ట్రైనింగ్ సర్వేయర్లకు అంతర్గాం తాసిల్దార్ స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ అంతర్గాం మండలంలోని భూములపై సక్రమంగా సర్వే నేర్చుకొని రైతులతో మంచి సంబంధాన్ని కొనసాగించి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి వచ్చిన పిటీషనర్లకు సలహాలు, సూచనలు అందజేయడం జరిగిందని అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. అనంతరం ట్రైనింగ్ కు వచ్చినటువంటి సర్వేర్లు తాసిల్దార్ రవీందర్ పటేల్ ను శాలువాలతో సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లలిత కుమారి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు పక్షవాతం..దాతలు ఆదుకోవాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 17 :** రేక్కాడుతే గాని డోక్కాడని కడు నిరుపేద కుటుంబం వారిది ఆ నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కైనా ఆయనకు పక్షవాతం రావడంతో తల్లి కొడుకు దిక్కులేని అనాధలయ్యారు, విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన తల్లి కొడుకుకు గత ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు.తల్లి కొడుకు ఏదైనా కూలి నాలి పని చేస్తేనే జీవించే పరిస్థితిలో అనారోగ్యానికి గురై 15 రోజుల క్రితం శ్రీకాంతు కు పక్షవాతం రావడంతో ఉమ్మిడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అకిరా హాస్పిటల్ లో చేర్చారు.చికిత్స కొరకు చేతిలో చిల్లి గవ్వలేకపోవడంతో , చేయడం స్థానిక పవర్ యూత్ సభ్యులు 53 వేల రూపాయలు పోగుచేసి పవర్ యూత్ అధ్యక్షులు సుంకి భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం హార్థిక సహాయాన్ని శ్రీకాంత్ తల్లికి అందజేశారు, పదాతలు పక్షవాతానికి గురైన శ్రీకాంత్‌కుటుంబం దాతల ఆర్థిక సహాయం కోసం ఏదిరి చూస్తున్నారు, దాతలు 9550593399 ఫోన్ ఫే చేయాలని కోరుతున్నారు,

## ఆవోపా లక్షట్టిపేట యూనిట్ ఆధ్వర్యంలో వనభోజనాలు



**చురకలు విలేఖరి, వెల్గటూర్,జులై 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ ఆవరణ లో మంచిర్యా ల జిల్లా లక్షెట్టిపేట్ ఆవోపా యూనిట్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని వనభోజనాలు,పోచమ్మ తీర్థాలు నిర్వహించారు.ఇందులో భాగంగా లలితా సహస్ర పారాయణం, విష్ణు సహస్ర పారాయణం,పోచమ్మ తల్లి, లక్ష్మి నరసింహ స్వామి కి ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా ఆటల పోటీలు,తంబోలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో దంపతులు జంటలుగా పాల్గొనిఅలరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు గుండా ప్రభాకర్, పల్లెర్ల శ్రీహరి,జిల్లా అధ్యక్షులు వొజ్జల రాజమౌళి, టౌన్ అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, జిల్లా ప్రధానకారదల్లి – కొంజర్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి వొజ్జల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అక్కేనపల్లి రవీందర్, పట్టణ కోశాధికారి దొమ్మాటి శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు వొజ్జల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జులై 17 :** ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామ శివారులోని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పరు, పాతదాంరాజీపల్లి గ్రామ శివారులోని గోదావరి నది నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను గురువారం పట్టుకున్నట్లు ఆర్ఐలు సిహెచ్. రేవంత్ రెడ్డి, రమేష్ లు తెలిపారు. తదుపరి చర్యలు నిమిత్తం వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించగా, పోలీసులు కేసు నమోదు చేశారు.

## పలు వార్డులను సందర్శించిన కమిషనర్



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 17 :** తెలంగాణ ప్రభుత్వ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ కోరుట్ల పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనే స్వయంగా తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలంటూ ప్రజలకు సూచనలు చేశారు. వానాకాలంలో వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో తొలగించారు. రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. అలాగే, రోడ్లపై నిల్వ ఉన్న నీటిని తొలగించి, భవన నిర్మాణ వ్యర్థాలతో గుంతలను పూడ్చించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రధానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17 :** సింగరేణి పిఆర్ఓ కు జర్నలిజంలో డాక్టర్ రేట్ ప్రధానం చేశారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీ రాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్ ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు. 'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్‌ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు. దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీ హెచ్ డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీ హెచ్ డీ సాధించటంపై ఛైర్మన్ & ఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. అలాగే ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ అభినందనలు తెలిపారు.

# ఆన్లైన్ మోసాలకు గురికాకండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17 :** అత్యాశకు పోయి ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని షీ టీమ్ ఎస్ఐ లావణ్య అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో అంతర్గాన్‌లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతిరోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగు తుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ హెడ్ మాస్టర్ ఏకంబరం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం

**-మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17 :** ఓసిపీ టు లో పనిచేస్తున్న పరమకుషం శ్రీనివాస్ చారి పుట్టిన రోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ మరియు ఆర్థిక చేయడం జరిగింది. కల్వచర్ల గ్రామానికి చెందిన రోడ్డ శంకర్ కిడ్నీలు సమస్యకు సంబంధించిన చికిత్స జరుగుతుంది. ఇటీవల శంకర్ వల్ల అమ్మ లచ్చమ్మ ఒక కిడ్నీ కూడా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఆపరేషన్ జరగడం వలన పని చేసు కోలేక ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని లయన్స్ క్లబ్ సభ్యుల దృష్టికీ తీసుకురాగా ఈరోజు శ్రీనివాస్ చారి పుట్టిన రోజు సందర్భంగా క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, మొల్మురి శ్రీనివాస్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు మరియు సభ్యుల సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజే యడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పవి అని తెలుపుతూ, చేసేది చిన్న సహాయం అయినప్పటికీ పేద కుటుంబానికి చాలా పెద్ద సహాయంగా ఉపయోగపడుతుంది. ఇంకా ఎవరైనా వారి పుట్టిన రోజు, పెళ్లి రోజు సందర్భంగా హంగు ఆర్భాటాలకు పోకుండా పేదలకు సహాయం చేయాలను కోరుతూ దాతలు మమ్ములను సంప్రదించినట్లయితే పేదవారికి మరింత సాయపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మేకల మారుతి, తీగల శ్రీధర్, అసం తిరుపతి, ఇరుగురాల సంపత్, అసం రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువ న్యాయవాదులకు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఇబ్రహింపట్నం మండల యువ న్యాయవాదులు అలాల శంకర్, సంఘం సాగర్ లను ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్ శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెఎసి కన్వీనర్ సొడల కమళకర్, కాశిరెడ్డి బస్కార్ రెడ్డి, అరె రమేష్, రాదరపు దేవదాస్, గన్నరపు ప్రసాద్, తలరి అనంద్, చెక్కిల అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సివిల్ జీఎంకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 17 :** కార్పొరేట్ జిఎండి వెంకటేశ్వర్లును ఆర్జి 2 పరిధిలో జిఎం వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ఆర్జి2 ఏరియాను సందర్శించిన జిఎం సివిల్ కార్పొరేట్ జిఎం ఛాంబర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్యతో జిఎం సివిల్ కార్పొరేట్ డి వెంకటేశ్వర్లు సమావేశమై ఏరియా కు సంబంధించిన సివిల్ పనులు, అనుమతుల నిమిత్తం కార్పొరేట్ లో ఉన్న పనుల విషయాలను చర్చించారుజిఎం సివిల్ కార్పొరేట్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఏరియాకి వచ్చిన వారిని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య మరియు సివిల్ అధికారులు శాలువాతో సన్మానించి పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, డివైఎస్ఇ వినయ్ సాగర్ ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు మరియు ఇతర సివిల్ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనుల కోసం కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక జులై 17 :** వీణ వంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల సీనియర్ నేత ఉడుత కుమార్ తమ గ్రామ నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి సమక్షంలో గురువారం కేంద్ర హెూమ్‌శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను హుజురాబాద్ పట్టణములో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కు పలు గ్రామాభివృద్ధి పనులకోసం నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు కుమార్ తెలిపారు. ఆయన వెంట బూత్ అధ్యక్షుడు దాచారపు ఓదెలు, నేతలు కారుపాకల శ్రీకాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.

## చెత్త రాహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

**-మున్సిపల్ ఇంజనీర్ చిట్యాల శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జులై 17 :** చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ ప్రజలను కోరారు. గురువారం కోరుట్ల మున్సిపల్ లోని 16 వార్డులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరుచేసి వార్డులోకి వచ్చే చెత్త బండికి ఇవ్వాలని కోరారు. చెత్తను రోడ్లపై మురికి కాల్వలలో వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా తడి పొడి చెత్తను వేరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని, బలిజ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పేదల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

**-ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కోనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17 :** పేదల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం రోజున పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ భవన్ లో సిపిఐ 4వ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముందు పతాకావిష్కరణ సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ చేయగా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అమరుల స్తూపానికి నివాళులు అర్పించారు. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా ఏఐవైఎఫ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లో మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం వ్యవహరించారు. ఈ మహాసభలలో సంతాప తీర్మానం తో పాటు సిపిఐ జిల్లా రాజకీయ రిపోర్టును జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు కలిగిన పార్టీ అని, పార్టీని కార్యకర్తలు రక్షిస్తే పార్టీ ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, సిపిఐ లో ఉన్న అనుబంధ సంఘాలు, సిపిఐ కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో కార్మిక చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారానే ఏర్పడ్డాయని, ఆ చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు తెలంగాణలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిందని, ఈ ఉద్యమంలో అనేకమంది సిపిఐ నాయకులు అమరులయ్యారని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణలోని భూములను సిపిఐ పార్టీ ద్వారానే పంచిపెట్టడం జరిగిందని తెలిపారు. ఎర్రజెండా కింద ఉన్న అన్ని పార్టీలు ఏకమై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు విద్య, ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసే కార్మికుల హక్కులను, మహిళలకు వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సుప్రీం కోర్ట్ ఈ కేసును సుమోటో ద్వారా స్వీకరించి, మావోలపై కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న మారనకాండను నిలిపివేసేటట్లుగా ఆదేశాలు ఇవ్వాలని, ఆటవిక చట్టాన్ని అమలుపరుస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నివారించి , భారతదేశం లోని కమ్యూనిస్టులు ఒకే తాటిపై వచ్చి, కార్మికుల, కర్షకుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. మావోలను అంత చేయడం వారి తరం కాదని, బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ అజెండాను భారతదేశంలో అమలు చేస్తుందని, దానిని ఎలాగైనా తిప్పి కొడతామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ పార్టీ పెద్దపెల్లి జిల్లాలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ...**

సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లాలో బలోపేతం చేయాలని, దానికి పెద్దపెల్లి జిల్లాలోని సిపిఐ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే కార్మిక, కర్షకుల హక్కులను సాధించవచ్చునని , పెద్దపెల్లి జిల్లాలో సింగరేణి లో పనిచేసే కార్మికులు పోరాటాల ద్వారా నే తమ హక్కులు సాధించుకున్నారని తెలిపారు.

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్ మాట్లాడుతూ....**

పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అని, పెద్దపెల్లి జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతా నికి ప్రతి కార్యకర్త తమవంతుగా పరిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కార్యవర్గ సభ్యులు,మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**-మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి**




**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 17 :**

కోరుట్ల మున్సిపాలిటీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఆర్జెడి షాహిద్ మసూద్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్ధికి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం ఉన్న మున్సిపల్ కమిషనర్ 7 మంది డ్రైవర్లను వారి లైసెన్స్, బ్యాచ్ తీసుకొని డ్రైవర్స్ గా అపాయింట్ చేయగా డ్రైవర్లు హైదరాబాద్ నుంచి చెత్త సేకరణ ఆటోలో కూడా తీసుకోవచ్చారు అప్పటినుండి చెత్త శేఖర ఆటోలలో డ్రైవర్స్ గా కొనసాగుతున్నారు. కానీ ఇప్పుడు వచ్చిన అధికారులు డ్రైవర్లను మేము చెప్పిన పని చేయాలి లేదంటే పని నుంచి తీసివేస్తామని డ్రైవర్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాయిత్ అలీ. ముక్రం బైగ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 17 :** జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం అనే కార్యక్రమం చేపట్టారు. అందులో బాగంగా జగిత్యాల పట్టణం లోని నటరాజ్ థియేటర్ రోడ్డు నుండి వాహనాలు వచ్చి నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయ పడ్డారు. రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడం లో కృషి చేయాలని టౌన్ సిఐ కరుణాకర్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

## పెద్దపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శిగా తాండ్ర సదానందం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17 :** పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవసారి తాండ్ర సదానందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయకత్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి



**చురకలు విలేకరి, రాయికల్,జూలై 17 :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 120 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట్,వార్డ్ ఇన్చార్జి రజాక్, విజయ్,గంగారెడ్డి, అశోక్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి,కోరుట్ల రూరల్,జులై 17 :** కోరుట్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఆయన స్థల పరిశీలన చేసి, నిర్మాణ పనులు నాణ్యతతో సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ , హౌసింగ్ డిఈ భాస్కర్, ఎంపీవో కృపాకర్, ఏఈ నీరాజ్ పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల రూరల్, జులై 17 :** వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతిని ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు వేగంగా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణం లో నాణ్యత పారదర్శకత పాటించాలంటూ సూచనలు చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అపర్ణ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కర్షకులకు క“న్నీటి” వెధ.....!

**-జాడలేని వానలు అన్నదాత ఆందోళన**
**-వేసిన పంటల రక్షణ కోసం మొదలైన పారకాలు**
**-పలు చోట్ల నారుమడుల కు పగుళ్లు**
**-గోదావరిలో తగ్గిన నీటిమట్టం**
**-వర్షం పడితే తప్ప వరిపంటలకు లేని ఆధారం**
**-గంగనాల ఆయకట్టు తగ్గిన నీటిమట్టం**
**-నారుల రక్షణ కోసం బిందెలతో నీళ్లు పోస్తున్న రైతులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (17) :** నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చాయని మురిసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వానకాలం ప్రారంభంలోనే కురిసిన జల్లులకు విత్తనాలు వేసిన అన్నదాతలు ప్రస్తుతం మొగులు వైపు చూస్తున్నారు. నీరులేక పలు చోట్ల విత్తనాలు ఎండి పోగా,గంగనాల అయకట్టు క్రింద వరి పంట కోసం వేసిన నారు రక్షణ కోసం కాపాడుకునేందుకు బిందెలతో నిరు పోస్తు రక్షించుకునే పనులలో ఉన్నారు. వానకాలం ప్రారంభమై నెల గడుస్తున్నా ఒక్క గట్టి వర్షం పడకపోవడంతో జిల్లా రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణ వర్షపాతంలో సగం కూడా కురవకపోవడంతో సాగు చేసేందుకు తండ్లాడుతున్నారు. రెండు రోజుల క్రితం అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురుస్తున్నా పంటలు పండే పరిస్థితి లేదు. భారీ వర్షం కోసం రైతులు ఎదురు చుస్తున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామపుర్, వేములకుర్తి, ఫకీర్ కోండాపుర్,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండాపుర్ ,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్ డబ్బ, ఎర్రపుర్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ ,ఇబ్రహింపట్నం గ్రామలలో మెక్కజోన్న పంట 8640ఎకారలలో ,పసుపుపంట 2510 ఎకరాలలో ,సోయాబీన్ పంట 680ఎకరాలలో,వరి పంటకోసం నారు ను 11230ఎకరాలకోసం,ఇప్పటికే వరి పంటను 1070 ఎకరాలలో వేసినట్లు వ్యవసాయ అదికారుల అంచన వేశారు. కాగ వర్షభావ పరిస్థితి లేకపోవటం తో రైతులు మెక్కజోన్న, సోయభిన్ ,వరి పంటల రక్షణ కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు.భోరు భావీ,నుతులలో నుండి సౌకర్యం ఉన్న రైతులు పారకా లు ప్రారంభించారు.సౌకర్యంలేని రైతులు వర్షం కోసం నిరిక్షిస్తున్నారు.

**గోదవరి నదిలో పుర్తిగ తగ్గిన నిటీమట్టం...**

వర్షకాలం లో ఎప్పుడు జలకలతో నిండుకుండలా అగుపించే గోదారి నీరు లేక రాళ్లు తేలి కలచేదిరి కనిపిస్తుంది. ఆశించినంతగా వర్షాలు లేకపోవడంతో గోదావరి బోసిపోయింది.గోదావరి నమ్ముకుని వేల ఎకరాల్లో పంటలు వేసిన రైతుకు వర్షాలు లేని కారణంగా పంటలు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని రైతులు ఆవేదనకు లోనవు తున్నారు.ఏది ఏమైనా భారీ వర్షం కురిస్తే తప్ప గోదావరి కింద ఉన్న పంటలు పండే పరిస్థితులు లేవని రైతులు అవేధన చెందుతున్నారు.

**“గంగనాల” కు గడ్డు కాలం...**

నిత్యం జలకళతో ఉండే గంగనాల కు అయకట్టు కు గడ్డుకాలం తప్పెట్టు లేదు.గత పదిరోజుల క్రితం వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యం అయకట్టు కు నిటీవిడుదల చేయగా గ్రామలలోని గంగనాల అయకట్టు 4 వేల ఎకరాల సాగు కష్టాకాలమేఉంది. గోదావరి జలాలతో బీడు భూముల ను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959లో జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు,2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు.ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరుగ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండుకుండలా తొణికిస లాడుతూ ఆయ కట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టుప్రసిద్ధిగాంచింది.ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వర్షం లేక నారు మడులు పగుళ్లు తెలియాయి దింతో రైతులు పంట రక్షణ కోసం విశ్వప్రయత్నాలు చేసి బిందెలతో నిరు పోసుకోని రక్షణ మార్గాలు చసుకుంటున్నారు.

**నారుల రక్షణ కు నీరు విడుదల చేయ్యలి**



గుమ్మల గంగన్న (అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములకుర్తి)




గంగనాల అయకట్టు క్రింద రైతులు వేసిన వరినారు రక్షణ కోసం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులు చోరవతో శ్రీరాం సాగర్ ప్రాజేక్టు నుంచి నీరు విడుదల చేయించి పంటల రక్షణకు సహకారాన్ని అందించాలి.

**బిందెలతో నిరుపోసుకునే పరిస్థితి బర్మగంగాధర్ (రైతు వేములకుర్తి)**



ప్రస్తుతం వర్షం లేక పంటలకు నిరు పారకం తో పారిస్తున్నం .పలు చోట్ల నిరు లేక వరిపంటల కోసం ముందుగా వేసుకున్న తుకం రక్షణ కోసం నారు మడి పగుళ్లు విడటం తో నిరు బిందెలతో తెచ్చుకోని పోసుకుని పంట రక్షణ చేసుకుంటున్నాం.







## పలువురికి పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 17 :** ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇటీవల ప్రమాడదానికి గురైన బీజేపీ కార్యకర్తల కుటుంబాలను గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ పరామర్శిం చారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దూడ సతీష్ భార్య మృతి చెందగా సతీష్‌కు కూతురుకు తీవ్ర గాయాలు కాగా వారిని వారి సగృహంలో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ ఆర్థిక సాయంని అందించారు. రోడ్డు ప్రమాదంలో గాయాలు అయి కోమాలో ఉన్న దూడ రాజన్న కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్‌సుధాకర్ పరామర్శించి ఆర్థిక సాయంను అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నృసింహున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీలు




**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 17 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గురువారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీలకు దేవస్థానం పక్షాన మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు.వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం అందించి దేవస్థానం పక్షాన స్వామివారి శేషవస్త్రం,ప్రసాదం చిత్రపటం దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటన శ్రీనివాస్ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు దేవస్థానం వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 17 :** నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాద్యత అందరిదని డిఆర్ డిఓ రఘువరన్, ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటారు. వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శశి కుమార్, ఆర్ఐ రాజేష్, ఏపీవో సతీష్, టిఏ సుధాకర్, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ ఫీడర్ చేయరు...ఫీజు వైర్ వేయరు...

**-ఎండిపోతున్న వరి పోలాలు**
**-లబోదిబోమంటున్న రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 17 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి రాజన్నపేట శివారులోని ఎస్ ఎస్ 10 ట్రాన్స్ఫార్మర్ పరిధిలో ఫీజు వైర్ తరచుగా కాలిపోయి వరి పంటలు ఎండి పోతున్నాయని దీంతో తాము రాత్రి పగలు పొలాల వద్దే పడుకునే పరిస్థితులు ఏర్పడినాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు రైతులు ల్యాగల నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి బీరయ్య యాదవ్, కల్లూరి సత్యపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి నాగిరెడ్డి తదితర రైతులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి ని ఏఇ పృథ్వీధర్ గౌడ్ ను జూన్ 16న కలిసి డబల్ ఫీడర్ను ఏర్పాటు చేయాల ని కోరారు.వెంటనే పరిస్థితిని సమీక్షించి డబల్ ఫీడర్ను ఏర్పాటు చేయాలని లైన్మెన్ లక్ష్మణ్ ను లైన్ ఇన్స్పెక్టర్ దేవయ్యలను ఏఇ ఆదేశించి నప్పటికీ ఖర్చులన్నీ భరిస్తామని రైతులు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏస్ట్ మెంటు వేయలేదని రైతులు ఆరోపిం చారు. సెస్ సిబ్బంది డబల్ ఫీడర్ వేయడం లేదు ఏస్ట్ మెంట్ వేయడం లేదు ఫీజు పోతే వేయడం లేదని ఏవరు అటు దిక్కే రావడం లేదని దీంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి, తామే ఫీజు వైర్ వేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ 10 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద ప్రస్తుతం 21 వ్యవసాయ పంపుసెట్ల కు 100 హెచ్ పి విద్యుత్ సరపరా జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా డబల్ ఫీడర్ ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని రైతులు తెలిపారు.



# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం





**-రామగుండం సింగరేణి ప్రాంతాన్ని టూరిజంగా తీర్చిదిద్దుతా**
**-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 17.:** ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటాలని, పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గోదావరిఖనిలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు-5 వద్ద రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు వద్ద పెద్ద ఎత్తున సింగరేణి కార్మికులతో కలిసిమొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటైన సభలో పాల్గొని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కార్మికులను ఉద్దేశించి సుదీర్ఘంగా మాట్లాడారు. రామగుండం సింగరేణి ఏరియాలో 4 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం అభినందనీయం అన్నారు. రామగుండం సింగరేణి ఏరియా బొందల గడ్డగా మారిందన్న పేరును మార్చేసి ఈ ప్రాంతాన్ని ప్రకృతి వనంగా.... టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ స్పష్టం చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం అతి త్వరలోనే సుందర నగరంగా తీర్చిదిద్దబోతున్నామని, అభివృద్ధి కార్యక్రమాల్లో నగరం అగ్రస్థానంలో నిలుస్తోందని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికుల అందరితో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మమేకమౌతూ మాట్లాడారు. మహిళా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మొక్కల పెంపకం పండుగలా జరుపుకోవాలి : జీఎం లలిత్ కుమార్ సింగరేణి బొగ్గు పరిశ్రమలో పనిచేసే ప్రతి కార్మికుడు మొక్కల పెంపకాన్ని పండుగలా జరుపుకోవాలని జీ.ఎం లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు వద్ద జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జీఎం లలిత్ కుమార్ కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు.మొక్కల పెంపకం కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు. ప్రతి కార్మికుడు విధిగా మొక్కలు నాటాలని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులతో కూడా మొక్కలు నాటించాలని సూచించారు. రామగుండం రీజియన్ పచ్చదనంగా మార్చేందుకు మనమంతా భాగస్వామ్యం కావాలని కోరారు. బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల పరిసరాలు, కార్మిక వాడాలన్నీ కూడా మొక్కల పెంపకంతో పచ్చదనంగా కనిపించాలన్నారు.సింగరేణి అధికారులు ఆంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, డి .రమేష్, కర్ణ, వరప్రసాద్, వీరారెడ్డి,పి రమేష్, రవీందర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, తిప్పారపు శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, పెద్దెల్లి ప్రకాష్ పాటు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ఎమ్మెల్యే : ఎంఎస్ రాజ్ ఠాగూర్.**

**కమాన్ పూర్ :**తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోజకవర్గం ను అభివృద్ధిలో ముందు స్థానంలో పెట్టి చూపిస్తాం గోదావరిఖని 39 డివిజన్ శివాజీ నగర్ వెజిటేబుల్ మార్కెట్ దగ్గర ఎల్ఆర్ఎస్ నిధుల నుండి 48 లక్షలతో 26 మీటర్ల నూతన బ్రిడ్జి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ.... గత 50 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి సంవత్సరం నరకాలములో పూర్తిస్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గమరియు ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేద కుటుంబాలకు బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది ప్రతి ఒక్కరు కూడా రామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోజకవర్గం మొట్టమొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తూ ముందుకు వెళు తున్నఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# తపాలాలో 2.0 నూతన సాంకేతికత



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జూలై 17 :** తపాలా శాఖ నిర్వహణలో ఆధునీకరణ దిశగా మార్పులు తీసుకొస్తున్నారు. పోస్టల్ రంగంలో సురక్షితమైన సేవల కోసం ఆధునాతన సాంకేతిక విధానం అమలుకు రంగం సిద్ధం చేశారు. తపాలా కార్యాలయల పనితీరు మెరుగుపరిచేందుకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 తో అనేక రకాల సేవలను ఇంటి నుండే సెల్ఫోన్ ద్వారా సౌలభ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. నంద తెలిపారు. ఈ క్రమంలో ఈ నూతన టెక్నాలజీని పెద్దపల్లి జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో జులై 22వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈనెల 18 నుండి 21 వరకు సేవలు నిలిపివేయబడతాయన్నారు. నూతన సాంకేతికతకు సంబంధించి పెద్దపల్లి డివిజన్ లో 2 హెడ్ పోస్ట్ ఆఫీసులు, 41 సబ్ పోస్ట్ ఆఫీసులు, 332 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఖాతాదారులు గుర్తించాలని అన్ని సేవలు 22వ తేదీన పున ప్రారంభమవుతాయని వివరించారు.

## ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల
# హాజరు పక్కాగా నమోదు చేయాలి



**చురకలు ప్రతిని కమాన్ పూర్ (పెద్దపల్లి) , జూలై-17:** ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పని తీరు పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.భవిత కేంద్రాల అభివృద్ధి, టీచర్స్, విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో హాజరు నమోదు, సుల్తానాబాద్ మండలంలో పైలట్ గా చేపట్టిన మిడ్ డే మిల్స్ యాప్ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను మనం తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో 68 శాతం వరకే విద్యార్థుల హాజరు ఉండటం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెగ్యులర్ గా పాఠశాలలకు పిల్లలు వచ్చేలా ప్రోత్సహించాలని , గైర్హాజరైన విద్యార్థులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ లు వారి మండలంలో 5 పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఆన్ లైన్ లో వివరాలు సరిగ్గా నమోదు చేస్తున్నారా పరిశీలించి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మిడ్ డే మీల్స్ వివరాలను యాప్ లో అప్ డేట్ చేసి, ఆ యాప్ వివరాల ప్రకారం పేమెంట్ చేసేందుకు బిల్లులు సమర్పిం చడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో రాబోయే ఐదు సంవత్సరాలలో ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం లేకుండా మౌలిక వసతుల కల్పన చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.